19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 10 సెప్టెంబర్ 2025

పేజీలు : 8

### మావోయిస్టు పార్టీ

## కమాండర్ ఇన్ చీఫ్‌గా తిప్పరి తిరుపతి?



**చురకలు ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్09 :** మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నంబాల కేశవరావు, అలియాస్ బస్వరాజు అలియాస్ గంగన్న ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఆ పార్టీ కొత్త దళపతి ఎవరనే చర్చ ప్రారంభమైంది. కమ్యూనిస్టు, విప్లవ శ్రేణులతో పాటు సాధారణ ప్రజలతో పాటు సర్కారు వర్గాల్లో ముఖ్యంగా సాయుధ బలగాల్లో ఈ ప్రశ్న ఉదయిస్తోన్నమాట వాస్తవమే....ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న ఇద్దరు తెలంగాణ నేతల్లో ఒకరికి లేదా? బెంగాల్‌కు చెందిన నాయకునికి ఈ బాధ్యతలు తాత్కాలికంగా అప్పగిస్తారనే అభిప్రాయా లు వ్యక్తం అవుతుండగా. తాజాగా మావోయిస్టు పార్టీ కొత్త చీఫ్‌గా తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ,ని కొత్త సెక్రెటరీగా నియమించినట్టు తెలిసింది.అయితే.. మావోయిస్టు పార్టీలో ప్రత్యేక ప్లీనరీ, లేదా మహాసభల్లో మాత్రమే పూర్తి స్థాయి ప్రధాన కార్యదర్శిని ఎన్నుకునే అవకాశం ఉంటుంది. ఎన్కౌంటర్లో మరణించిన కేశవరావు,ఆలియాస్ బసవరాజు,మృతి చెందిన మూడున్నర నెలల తర్వాత మావోయిస్టు పార్టీ కరీంనగర్ జిల్లాకు చెందిన తిప్పరి తిరుపతి అలియాస్ దేవోజిని, కొత్త కేంద్ర నాయ కుడిగా నియమించినట్లు సమాచారం.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

## వేగవంతంగా పూర్తి చేయాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పర్యటించి పంచాయతీ భవన నిర్మాణ పనులను మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. జగిత్యాల రూరల్ మండలం కండ్లపెల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈ జిఎస్) ద్వారా మంజూరైన అంగన్వాడీ కిచెన్ షెడ్ పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎంపీడీవో రమాదేవి, తహసీల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లోయర్ మానేరు జలాశయం 2 గేట్ల ఎత్తివేత

◆**4000 క్యూసెక్కులు విడుదల**



**చురకలు ప్రతినిధి కరీంనగర్,సెప్టెంబర్ 09 :** లోయర్ మానేరు జలాశయానికి సుమారు 8 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడం, ఇప్పటికే 24.034 టీఎంసీల కెపాసిటీ గల డ్యామ్ నీటిమట్టం 23.516కు చేరుకోవడంతో మంగళవారం సాయంత్రం రెండు గేట్లు ఒక అడుగు మేర ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.నీటి విడుదల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సిపి గౌస్ ఆలంతో కలిసి ప్రారంభించారు. ముందుగా పూజ కార్యక్రమం ప్రారంభించి స్విచ్ ఆన్ చేసి నీటి విడుదలను ప్రారంభించారు.ఈ సీజన్ కు తాగు, సాగునీటి కొరత లేదు : ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్రంలో వచ్చే ఏడాది సాగు, తాగునీటి కొరత లేదని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎగువ నుంచి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రెండు గేట్లు తెరిచి నాలుగు వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఎల్ఎండి 920 అడుగుల నీటిమట్టానికి గాను 919.40 అడుగులకు చేరింది. మొత్తం 7642 ఇన్ఫ్లో వస్తుండగా స్పిల్ వే ద్వారా 4 వేల క్యూసెక్కులు, కాకతీయ కెనాల్ కు ఐదువేల క్యూసెక్కులు నీటి విడుదల చేస్తున్నారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

◆**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మంగళ వారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో వైద్య అధికారులతో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పై, కీటక జనన వ్యాధుల నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజల్లో అవగాహన కల్పించాలని ఇంటింటా జ్వరం సర్వేలు, డ్రైడే నిర్వహించాలని, ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో డిస్పో గ్లాస్ లలో, కంటైనర్స్ లో వాటర్ నిలిచిపోయి దోమలు వృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని,డ్రై డే కార్యక్రమంలో భాగంగా నీటి నిలువ ఉన్న పాత్రలను పారబోసి స్టాగ్నట్ అయిన వాటర్ లో ఆయిల్ బాల్స్ వేయడం, వలన దోమ లార్వాలు వృద్ధి చెందకుండా ఉంటాయని తద్వారా జ్వరాల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు సంఖ్య 90 శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల లో డెలివరీల సంఖ్య చాలా తక్కువగా ఉందని పని తీరు మెరుగు పరుచుకోవాలని హెచ్చరించారు. వచ్చే మూడు నెలలలో డెలివరీల సంఖ్య 90 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేయిం చాలని ఆదేశించారు.ఈ.డి.డి. సమీపం లో ఉన్న గర్భిణులను గుర్తించి టీం సహకారంతో ప్రభుత్వ దవాఖానలో డెలివరీలు అయ్యేటట్లుగా మోటివేషన్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్, ఉపవైద్యాధి కారి డాక్టర్ ఎస్ .శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ.శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, డిపిఓ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

### మహిళా సంఘాల ఆధ్వర్యంలో

## యూరియా సరఫరా కేంద్రాలు

◆**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 09 :** ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు వ్యాపారంలో రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.మంగళవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తేజశ్రీ గ్రామైక్య సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ప్రారంభించుకోవడం జరిగింది అని తెలిపారు. ఎరువులు, పురుగుల మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు న్యాయమైన విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు పురుగుల మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు పురుగుల మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా

2లో

## మున్సిపల్ కార్యాలయంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,సెప్టెంబర్09 :** మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాష,యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పట్ల అనుచిత వాక్యలు చేసిన వ్యక్తి పై పిర్యాదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 09 :** రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పట్ల  అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు నారాయణపురం మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్ మంగళవారం ఎస్సై రాహుల్ రెడ్డికి లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు.వాయిస్ ఎల్లారెడ్డిపేట మండల్ , ఎల్లారెడ్డిపేట మండలం వాట్సప్ గ్రూపులలో 9182 436801 సెల్ నెంబర్ తో బిఆర్ఎస్ డిజిటల్ సిరిసిల్ల ఆష్ 5తో ఒక వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా వైరల్ చేస్తున్న వ్యక్తిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఎస్సై రాహుల్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి బుచ్చిలింగి సంతోష్ గౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, ఇలియాస్ బాబాలున్నారు.

## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ఏఎంసీ చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 9 :** కమాన్ పూర్ మండలం పెంచికల పేటకు చెందిన పల్లె కనకయ్యను కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై నాలా రాజు మంగళవారం పరామర్శించారు.గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పల్లె కనకయ్యను వైనాల రాజు పరామర్శించి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ద్వారా వచ్చిన సందేశమైన త్వరగా కోలుకుంటావు ధైర్యంగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు పల్లె కనకయ్యకు సందేశం ఇచ్చారు. వైనాల రాజు తో పాటు చొప్పరి శేఖర్, లల్లు, బొజ్జ సతీష్, నల్లెల్లి శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 9 :** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలి అని కమాన్ పూర్ మండల బిజెపి అధ్యక్షుడు కోయాడ సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. బిజెపి అధిష్టానం పిలుపుమేరకు లో భాగంగా నాగారం పెంచికలపేట గ్రామాల్లో బిజెపి నాయకులు తిరుగుతూ సమస్యల ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కోయాడ సతీష్ మాట్లాడుతూ నాగారం గ్రామంలో దోమలు ఎక్కువ ఉన్నాయని పేర్కొ న్నారు. పాఠశాలల్లో బాలికలకు సరైన మూత్రశాల లేక ఇబ్బంది పడుతున్నారు అని అలాగే పెంచికలపేట ఎఫ్సీఐ రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారిందని ఆరోపించారు. అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నాగారంలో ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారిందని దాన్ని గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకొని రిపేర్ చేయించి గ్రామ ప్రజలకు పారిశుద్ధ్య నీరు అందించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. వెంటనే కమాన్ పూర్ మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించాలని లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి రాము, దండే లక్ష్మీనారాయణ, మట్ట శంకర్ మల్లారపు అరుణ్ పథకాన్ని విశ్వతేజ పెద్దపల్లి శ్యాంసుందర్ మోర ప్రశాంత్ పిల్లి చంద్రయ్య కొమ్ము శ్రీనివాస్ చాగంటి లక్ష్మణస్వామి కుండీల శ్రీనివాస్ రామస్వామి గట్టు శ్రీనివాస్ ఆసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్డా మంత్రి శ్రీధర్ బాబు

**-మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అంగన్వాడి పనులకు భారీగా నిధులు**

**-హర్షం వ్యక్తం చేసిన మంథని ప్రజానికం**



**చురకలు ప్రతినిధి కమాన్ సెప్టెంబర్ 9 :** తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ, వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఒకవైపు రాష్ట్ర అభివృద్ధి, మరొకవైపు మంథనిని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల్లో భాగంగా మంథని నియోజకవర్గంలోని అంగన్వాడి పనులకు 10 కోట్ల 60 లక్షల నిధులను భారీగా మంజూరు చేశారు. మంథని నియోజక వర్గంలో మంథని, ముత్తారం, కమాన్ పూర్, పాలకుర్తి మండలాల్లోని 79 ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి అభివృద్ధి పనులకు గాను 9 కోట్ల 64 లక్షలు, 48 అంగన్వాడి కేంద్రాల పనులకు గాను 96 లక్షలు డిఎన్ఎఫ్టి నిధుల నుండి మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. మంత్రి శ్రీధర్ బాబు భారీగా నిధులు మంజూరు చేయించడంతో మంథని ప్రజానీకం హర్ష వ్యక్తం చేస్తూ, మంత్రి హయంలో మంథని  అభివృద్ధి దిశగా పయనించడం ఆనందంగా ఉందని పలువురు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## 19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ : ఎపిఎ జిఎం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 9 :** సెప్టెంబర్19న గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నామని, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కార్యాలయం వారి ఆదేశాల మేరకు అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల లోని అడ్రియాల లాంగ్ వాల్ గనిలో విధులు నిర్వహిస్తు 2025 సంవత్సరంలో జనవరి మాసం నుండి ఆగస్టు మాసం వరకు 80 మస్టర్ల కంటే తక్కువ హాజరు నమోదు చేసిన ఉద్యోగు లకు సెంటినరీ కాలనీలోని సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు ఈ నెల 19న ఉదయం 9 గంటల నుండి గైర్హాజరు కౌన్సిలింగ్ నిర్వహించ బడునని తెలిపారు. కావున సదరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరుకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట తీసుకొని, ఈ కౌన్సిలింగ్ కు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. సంబంధిత గనుల సంక్షేమాధికారులు గైర్హాజరు ఉద్యోగులకు తెలియజేసి, వారి కుటుంబ సభ్యులతో సహా హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు.

## అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, సెప్టెంబర్ 9 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్‌లో గల మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీహాల్లో మంగళవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1984-85 విద్యా సంవత్సరంలో పదవ తరగతిని అభ్యసించిన పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వ హించుకున్నారు.ఈ సందర్భంగా వారు గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అలనరీ పూర్వ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూరియా సరఫరా కేంద్రాలు



**మొదటి పేజీ తరువాయి...**మద్దతు పలకాలని కోరారు. రైతులకు ఎరువుల పంపిణీని కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, డిఆర్డిఓ శేషాద్రి ప్రశాంత్, లింగాల భూపతి, బైరినేని రాము , మోర లక్ష్మీరాజ్యం, మునిగల రాజు, చుక్క శేఖర్,ఎగుర్ల ప్రశాంత్,చోటు,చెన్నమనేని ప్రశాంత్, భరత్ మరియు మహిళా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి చదును చేసిన ముగ్గురిపై కేసు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 09 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ శివారులోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ప్రవేశించి చదును చేసినందుకు గాను ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాహుల్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్‌లోని సర్వే నెంబర్ 1070లో ఎటువంటి చెల్లుబాటు పత్రాలు లేకుండా అదే గ్రామానికి చెందిన గెంటె శ్రీనివాస్, తిరుపతి, పెద్ద లక్ష్మి అక్రమంగా ప్రవేశించి చదును చేసి పంటలు పండిస్తున్నారు. ఆ స్థలంలో హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. వాటిని తొలగించి సేద్యం చేస్తున్న సమచారంతో తహసీల్దారు సుజాత పోలీస్స్టేషన్‌లో పిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాహుల్‌రెడ్డి తెలిపారు.

# ఘనంగా గణనాథుడి నిమజ్జన విజయోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 09 :** కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, ముఖ్య అతిథులుగా ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, డీఎస్పీ రాములు, ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపీడీవో రామకృష్ణ, సిఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, ఎంఈఓ గంగుల నరేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ప్రతి శాఖ సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించి, వందరోజుల ప్రణాళిక పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, సిబ్బంది, పట్టణ ప్రజలు, పాత్రికేయులు పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమ విజయానికి సహకరించిన రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్, వైద్య శాఖలు, వినాయక మండప నిర్వాహకులు, ప్రజాప్రతినిధులందరికీ కమిషనర్ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను
# అధికారికంగా జరపాలంటూ సిపిఐ డిమాండ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 09 :** ఈ నెల 11నుండి 17 వరకు జరగనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోరుట్లలోని ప్రభాకర్ భవనంలో కరపత్రం, గోడ పత్రికను విడుదల చేసిన అనం తరం వారు మాట్లాడుతూ 1947లో నిజాం పాలనలో జమీందారులు, రజాకారుల దమనానికి వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని గుర్తుచేశారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య, సాకలి ఐలమ్మ, షేక్ బందగి, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మగ్గం మోహినుద్దీన్ తదితరులు త్యాగం చేశారని తెలిపారు. ఈ పోరాటం ఫలితంగా మూడు వేల గ్రామాలు విముక్తమై, పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని వివరించారు. అయితే నేటి కేంద్ర ప్రభుత్వం ఈ పోరాటాన్ని వక్రీకరించి హిందూ-ముస్లిం కలహంగా చూపుతోందని వారు విమర్శించారు. ప్రభుత్వం ఈ పోరాటాన్ని అధికారికంగా గుర్తించి, విద్యార్థుల పాఠ్యాంశాలలో చేర్చాలని, అమరుల విగ్రహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈనెల 17న మెట్పల్లిలో ప్రారంభమయ్యే బైక్ ర్యాలీ, కోరుట్ల గుండా జగిత్యాలలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో జరిగే బహిరంగ సభతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు అన్నం రాధారాజు, తిప్పర్తి రమేష్, పులగం గోపాల్, ఎంఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.సమీర్, గోపం లక్ష్మీనారాయణ, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియిబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి



**చురకలు విలేకరి,ధర్మపురి,సెప్టెంబర్ 9 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల్లో పెండింగ్ లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ కళాశాల విద్యార్థులు మంగళవారం నిరసన తెలిపారు. ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపల్ లింగమూర్తి, అధ్యాపకులు వడ్కాపురం మహేష్, బిజెపి జిల్లప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**చురకలు విలేకరి,జగిత్యాల, సెప్టెంబర్ 9 :** తెలంగాణ భాషా సంస్కృతిని నలుదిశల వ్యాపింప చేయడం కోసం తన సాహిత్యం తో నిరంతరం శ్రమించిన తెలంగాణ కవితా పితా మహుడు కాళోజీ నారాయణ రావు అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు కొనియాడారు. మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ జగిత్యాలలో కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం ఏర్పాటు చేసిన స్వర్గీయ కాళోజీ జయంతి వేడుకల్లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కవులు కవయిత్రులు కాళోజీ సాహిత్యంపై కవితా గానం ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, రుద్రంగి కమల, రుద్రంగి రమాదేవి, రాదా,మద్దెల ప్రభాకర్, సవిత కంకటి, డాక్టర్ శ్యామ్ సుందర్, ఓదెల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రజాకవి, పద్మవిభూషణ్, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాకవి కాళోజీ సేవలు, తెలంగాణ ఉద్యమానికి చేసిన కృషి, ఆయన రచనలు తెలంగాణ సంస్కృతి, స్వేచ్ఛ, సమానత్వాన్ని ప్రతిబింభించాయని తెలిపారు. తెలుగు భాషా మాధుర్యం, సంపద, సంస్కృతి కలిగిన భాష అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాళోజి జయంతి సందర్భంగా ప్రతియేట సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుని, రాష్ట్రానికి చెందిన సాంస్కృతిక కళాకారులను గుర్తించి ప్రభుత్వం పురస్కారాలు అందిస్తుందని తెలిపారు.

## రెడ్ కో చైర్మన్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** తెలంగాణ రెడ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. శరత్ ను మంగళవారం హైద్రాబాద్లో ట్రెసా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎండీ.వకీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్కో చైర్మన్ డా.శరత్ ను ఆయన శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## నరసింహుని దర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 9 :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పక్షాన పూర్ణకుంభంతో మేల తాళాలతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంతో పాటు అన్ని అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద పండితులు ఆశీర్వదించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నంబి నరసింహ మూర్తి, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహారెడ్డి, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ ఉదయ్ కుమార్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (09) :** మన భాషా సంస్కృతిని నలుదిశల వ్యాపింప చేయడం కోసం తన సాహిత్యం తో నిరంతరం శ్రమించిన తెలంగాణ కవితా పితా మహుడు కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని తహశీల్దార్, మండల పరిషత్, మౌడల్ స్కూల్ తదితర పాఠశాల లలో, గ్రామపంచాయతీ కార్యలయలలో కాలోజీ చిత్ర పఠం ఏర్పాటు చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓ మహమ్మద్ సలిం, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ అయా కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి మండలం మేడిపల్లి, సెప్టెంబర్ 09 :** కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా మేడిపల్లి పాఠశాలలో తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో తెలుగు పదాలు, కవుల జీవిత విశేషాలతో చార్టుల ప్రదర్శన, విద్యార్థులకు తెలుగు క్విజ్, కాళోజి జీవితంపై వ్యాసరచన పోటీ, తెలంగాణ భాష గొప్పతనం పై ఉపన్యాస పోటీ, అలాగే పద్యాల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఔన్నత్యం పై కృషి చేస్తున్న తెలుగు పండితులు సొప్పరి శ్రీనివాస్ ని ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు సి.హెచ్ నాగమణి ,ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మలత, నాగన్న, జ్యోతి, భీమన్న, లక్ష్మి, సొప్పరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది.

# పెన్షనర్స్ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి,జగిత్యాల సెప్టెంబర్ 9 :** కాలాన్ని ఆయుధంగా మార్చుకొని తన కవిత్వం,రచనల ద్వారా ప్రజలకు చైతన్యము కలిగించిన మహనీయుడు మహాకవి కాళోజీ అని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.మంగళవారం సంఘ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ 111వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఊపిరి గా జీవించిన కాళోజీ జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.పుట్టుక నీది,చావు నీది, బతుకంతా దేశానిది అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలుగు భాష,సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా,వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకించి,అణచివేత,అన్యాయాలపై ధిక్కార స్వరం వినిపించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,సహ అధ్యక్షుడు బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, ఎం.డి.యాకూబ్, విజయ లక్ష్మి,కరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో మంగళవారం ఆయిల్ పామ్ సాగు పద్ధతులు,తోటల యాజమాన్యంపై ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుచేయబడుతుందని,త్వరలోనే యశ్వంతరావుపేట గ్రామంలో లోహియా కంపెనీ వారు ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతున్నారని,ఒకవేళ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కావడానికి ఆలస్యం జరిగినా పంట దిగుబడి కొని రైతులకు వారం రోజుల్లో డబ్బులు ఖాతాలకు జమ చేసే పూర్తి భాధ్యత లోహియా కంపెనీ భరిస్తుందని తెలిపారు.ఈ మేరకు వారికి ప్రభుత్వం తో ఒప్పందం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామంలో గల ఆయిల్ పాం తోటలను రైతులతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి జ్యోతి, ఏఈవో రాజేష్, హెచ్ఎస్ఈవో అనిల్ కుమార్, లోహియా కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ భరత్ పాల్గొన్నారు.

## డిపార్ట్మెంటల్ స్థాయి వాలీబాల్ పోటీలను
# ప్రారంభించిన ఎస్వోటు జిఎం. రామ్మోహన్ రావు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 9 :** రామగుండం -3 , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను రామగుండం-3 ఏరియా ఎస్వోటుజిఎం యం. రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు.కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, తోపాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని ఎదిరించిన ధిక్కార స్వరం "కాళోజీ"

**-తెరవే రాష్ట్ర ఉపాధ్యక్షులు కూకట్ల తిరుపతి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 9 :** సమాజంలోని సకలాది పత్యాలను అన్యాయాలను అడుగడుగునా ధిక్కారస్వరంతో నిరసించిన మహాకవి కాళోజి నారాయణరావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకట్ల తిరుపతి అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలసాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమకాలీన సామాజిక సమస్యలపై పాలకుల అవినీతిపై అక్షరాయుధాలను సంధించిన ప్రజాకవి కాళోజీ ప్రాతఃస్మరణీయుడని కొనియాడారు. తెలంగాణ భాషను, గోసను తన కలంలో పలికించిన ప్రజాకవి కాళోజీ తెలంగాణకు నిలువెత్తు సంతకంగా నిలిచాడన్నారు. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిదని తన జీవిత సర్వస్వాన్ని తెలంగాణ కోసం అర్పించిన త్యాగధనుడు కాళోజీ నారాయణరావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం సముచితమన్నారు. పౌరులకు సమాజం పట్ల బాధ్యతను తన రచనల ద్వారా గుర్తుచేసి తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పాడన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దబ్బెట రాములు, అంకతి సంజీవ్, లోకిని సదానందం, మానుపాటి రాజన్న, బాదం జ్యోతి తదితరులు ప్రసంగించారు. విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు పద్మ విభూషణ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## జిల్లా ఎస్పీని కలిసిన పాత్రికేయులు



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను పాత్రికేయులు షహేరాజ్ ఉద్దీన్ మోసిన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జగిత్యాల జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడం పట్ల ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 9 :** మెట్ పల్లి మండలంలోని వేంపేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారంపెల్లి శ్రీనివాస్ గుండె పోటుతో మరణించాడు.తిరుపతి దర్శనం కోసం వెళ్ళిన శ్రీనివాస్‌కు అక్కడ గుండెపోటు రావడంతో మరణించినట్లు తోటి మిత్రులు తెలిపారు. మారంపెల్లి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్‌గా, ఎబివిపి నాయకుడు నుంచి బిజెపి రాష్ట్ర సభ్యుడుగా ఎదిగి భారతీయ జనతా పార్టీలో ఎలలేని సేవలు అందించారు. ఆయనకు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం



**చురకలు విలేకరి,ధర్మపురి,సెప్టెంబర్ 9 :** ధర్మపురి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి మంగళవారం అవార్డుల ప్రధానం చేశారు స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో మండలానికి చెందిన 26 మంది ఉపాధ్యాయులను తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాసరావులు అవార్డులు ప్రధానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సీతాలక్ష్మి, సిఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విధులను బహిష్కరించి న్యాయవాదుల నిరసన



**చురకలు విలేకరి,ధర్మపురి,సెప్టెంబర్ 9 :** ఇటీవల హైదరాబాద్‌లో న్యాయవాది సురేష్ బాబు మీద కొంతమంది వ్యక్తులు దాడిచేసి గాయపరచటాన్ని నిరసిస్తూ మంగళవారం ధర్మపురి న్యాయవాదుల అసోసియేషన్ కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధర్మపురి న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ లో న్యాయవాది బండారు సురేష్ బాబు పై జరిగిన దాడిని ధర్మపురి న్యాయవాదుల అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందని దాడి చేసిన వ్యక్తులపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.న్యాయవాదుల హక్కులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల పరిరక్ష చట్టాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బందెల రమేష్,పూర్వ అధ్యక్షులు రౌతు రాజేష్, ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్ న్యాయవాదులు రామడుగు రాజేష్,ఒరుగంటి చంద్రశేఖర్,కస్తూరిశరత్ కుమార్,గడ్డం అనిల్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజా కవి కాళోజి

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 09 :** తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను తెలంగాణ ప్రజల్లో రగిలించిన ప్రజాకవి కాళోజి నారాయణరావు అని వక్తలు కొనియాడారు. కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,ఏజిపి పసుల కృష్ణ,ఏఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిర్ల లింగంగౌడ్,బండారి బాల్రెడ్డి, గుర్రపు రాములు ,గంట బుచ్చాగౌడ్ ,ఎలగందుల నర్సింహులు, ఏఎంసి డైరెక్టర్ మెండే శ్రీనివాస్, పొన్నాల తిరుపతి రెడ్డి,అంతేర్పుల గోపాల్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్,షకీల్ , పుల్లయ్య గారి తిరుపతిగౌడ్, తదితరులు పాల్గొని కాళోజి నారాయణరావుకి నివాళులర్పించారు.

# బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల వితరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 09 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ పంచాయతీలో వాటర్మెన్గా పని చేస్తూ ఇటీవల నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందిన మార్వాక బాలయెల్లం పెద్దకర్మకు బొప్పాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కొండాపురం బాల్రెడ్డి50 కిలోల బియ్యం వితరణ చేశారు, అదేవిధంగా బీజేపీ నాయకులు బియ్యం,నిత్యవసర సరుకులు వెయ్యి రూపాయల నగదును వితరణ చేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన బాల ఎల్లం గ్రామానికి వాటర్ మెన్గా చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడుతూ,భవిష్యత్తులో వారి పిల్లల చదువుకు తమవంతు సహాయ సహ కారాలు అందిస్తామని బిజెపి నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ నాయకులుకొండాపురం సత్యంరెడ్డి, లింగమ్మగారి భాస్కర్,నిమ్మల సత్యం, వరుస రాకేష్,కానమేని వినయ్,అల్లే రాజు,అనరసి కిష్టయ్య,ఇబూది హన్మంత్ ,ఇబూది రవి,మారవేణి రంజిత్ కుమార్ తోపాటు కులసంఘ సభ్యులు మాస్కురి శేఖర్, మరుపాక సునీల్, మిరిదొడ్డి శ్రీనివాస్,మరుపాక శ్రీనివాస్, మిరిదొడ్డి ఎల్లయ్య, మరుపాక దేవయ్య, మస్కూరి శ్రీకాంత్, మరుపాక రామచంద్రం, మరుపాక నారాయణ, తెడ్డు శివయ్య తదితరులు పాల్గొన్నారు.


# కళాకారులను ప్రోత్సహించడం హర్షనీయం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 9 :** కళాకారులను ప్రోత్సహించి వారిని గుర్తింపు ఇవ్వడం హర్షనీయమని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పరశు రామ్ గౌడ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళా భారతిలో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ దసరా దీపావళి కళాకారులకు ఇచ్చే పురస్కారాల అవార్డు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళామతల్లి ఒడిలో ఎందరో కళాకారులు పుట్టుకొస్తున్నారని అయినా గుర్తింపు రావడంలేదని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తే వారికో గుర్తింపు ఇచ్చిన వారైతారని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 19న నిర్వహించే బిట్ బిట్ డాన్స్ అకాడమీ అవార్డు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కరీంనగర్ కళాభారతిలో బిట్ బిట్ డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని ప్రముఖ డాన్స్ మాస్టర్ పులిపాక దేవా పేర్కొన్నారు. ఆసక్తి కలవారు తమ పేరును పులిపాక దేవా. 91777 09 591. వీర్ల ప్రశాంత్ సెల్ నెంబర్ 9866 426371 కు సంప్రదించాలని పేర్లు అక్టోబర్ 10వ తేదీ లోపున పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 19న కళాభారతిలో జరిగే విజయదశమి, దీపావళి పురస్కారాల అవార్డులు అందజేయడం జరుగుతుంది అని దేవా తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర కన్వీనర్ దాసరి రామస్వామి , పెద్దపల్లి జిల్లా కళాకారుల అధ్యక్షుడు బుర్ర గడ్డ రవి, భూపెల్లి మల్లేష్, వీర్ల ప్రశాంత్, జబ్బార్ ఖాన్ , ధర్మరాజు కరీంనగర్, ధనరాజ్, తాళ్లపల్లి సంధ్య, రామకృష్ణ, రజాక్, ముజ్జు, వంశీ, ఆకన భాస్కర్, శేఖర్ నాయుడు, సాయి అనిల్, వంశీ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి యువతి మృతి

**-పాఠశాలకు వెళ్ళమని మందలించడంతో గడ్డి మందు తాగిన మధుమతి చికిత్స పొందుతూ మృతి**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 09 :** పాఠశాలకు వెళ్ళమని తల్లి మందలించినందుకు కూతురు మధుమతి గడ్డి మందుతాగి ఆత్మహత్య యత్నం చేసుకోగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో నివాసం ఉంటున్న లకావత్ పరంగి లలిత దంపతుల కూతురు లకావత్ మధుమతి(16) స్థానికంగా ఉన్న పాఠశాలలో 10 వ తరగతి చదువుతుంది ఈనెల 1 న, పాఠశాలకు ఎందుకు వెళ్లడం లేదని తల్లి మందలించడంతో మనస్థాపానికి గురైన మధుమతి గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గత వారం రోజులుగా మధుమతి మృత్యుత్తో పోరాడుతూ మృతి చెందిందని కుటుంబ సభ్యులు కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు మధుమతి మృతితో దుమాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడతామన్నారు.

## ఎలగందుల శ్రీనివాస్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 09 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎనగందుల శ్రీనివాస్ ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి మ్యాథమాటిక్స్‌లో పీఎచ్డీ పట్టా సాధించినందుకు ఏజిపి పసుల కృష్ణ శాలువా కప్పి సన్మానించారు.మండల కేంద్రానికి వచ్చిన శ్రీనివాస్ను అభినందించి సన్మానించారు. ఇక్కడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,ఏఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిర్ల లింగంగౌడ్ ,బండారి బాల్ రెడ్డి,గుర్రపు రాములు ,గంట బుచ్చాగౌడ్,ఎలగందుల నర్సింహులు, ఏఎంసి డైరెక్టర్ మెండే శ్రీనివాస్, పొన్నాల తిరుపతి రెడ్డి, అంతేర్పుల గోపాల్,పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, షకీల్,పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 09 :** వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం శ్రీ కాళోజీ నారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోన సత్యం మాట్లాడుతూ.. కాలోజీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 9వ తేదీని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం గా ప్రకటించింది. వారు ఎన్నో అవార్డులు జాతీయస్థాయిలో అవార్డులను గ్రహించి తెలంగాణ మాండలిక భాషకు కృషిచేసి భాష అభివృద్ధిలో భాగంగా ఎన్నో పుస్తకాలు రచించి గొప్ప కవిగా పేరుగాంచారని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు క్రాంతి అంగన్వాడీ టీచర్లు లావణ్య స్వరూప ఆయమ్మలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంటును అందజేత



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 09 :** వీణవంక మండల పరిధిలోని చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు కరీంనగర్ ఆర్ఓ ప్లాంట్ లైన్స్ క్లబ్ కాలేశ్వరి అందజేసిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో పాఠశాలకు 100 లీటర్ల కెపాసిటీ గల ఆర్వో ప్లాంటును అందించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గర్రెపల్లి రాణి,లైన్స్ క్లబ్ గవర్నర్ సింహరాజు కోదండ రామయ్య,లయన్స్ క్లబ్ ప్రతినిధులు బూర్ల అనురాధ గారు, సరిత గారు, డాక్టర్ సౌమ్య గారు, కొండూరి రాధిక ఉన్నారు.

# లింగ నిర్ధారణ చట్టంపైన అవగాహన సదస్సు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 9 :** రామగుండం మండలం లోని లక్ష్మి పూర్ గ్రామంలో ప్రాథమక ఆరోగ్య కేంద్రం నందు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ,అస్పృశ్యత, మహిళల హక్కులు,అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు ,సఖి సేవలు,అంగన్వాడీ సేవలు,పనిప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న దాడులకు సంబందించిన చట్టం,మాదకద్రవ్యాలు మొదలైన వాటి గురించి వివరించడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి సోషల్ వర్కర్ శ్రీనివాస్ మరియు సూపర్వైజర్ సంతోష్ మాట్లాడుతు బాలల హక్కులు,బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు సీనియర్ సిటిజన్స్ , సైబర్ నేరాలపై, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మానికేశ్వర్ రెడ్డి, పీహెచ్ ఎం- పారిజాతం, హెచ్ ఏ తిరుపతి,ఏ.ఎన్. ఎం లు, ఆశ వర్కర్లు, గర్భవతులు,ఆసుపత్రి సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 9 :** ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత అని సుచరిత అన్నారు. పాలకుర్తి మండలంలోని మండల సమాఖ్య సదస్సులో భాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై మహిళ సమాఖ్య సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతు ఆడపిల్లల సంరక్షణ,మహిళల హక్కులు, మిషన్ శక్తి పథకం అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు,సఖి సేవలు,అంగన్వాడీ సేవలు,పనిప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న దాడులకు సంబందించిన చట్టం,మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు,మాదకద్రవ్యాలు మొదలైన వాటి గురించి వివరించడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి సోషల్ వర్కర్ శ్రీనివాస్ మరియు సూపర్వైజర్ సంతోష్ మాట్లాడుతు బాలల హక్కులు,బాల్య వివాహాలను అరికట్టాలని,ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు సీనియర్ సిటిజన్స్, సైబర్ నేరాలపై, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటీఎం భాగ్యమ్మ, సిసి- శోభ రాణి,నిర్మల ,కనకధారా, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# క్రిసెంట్‌లో ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 9 :** పెద్దపల్లి సుభాష్ నగర్ క్రీసెంట్ పాఠశాలలో మంగళవారం ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను డిఈఓ మాధవి, సిఐ ప్రవీణ్ కుమార్, క్రిసెంట్ స్కూల్స్ చైర్మన్ అయాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలతో గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగవచ్చని,ఆర్చరీ విభాగానికి చెందిన చికితను ఉదహరించారు. డిఈఓ మాధవి మాట్లాడుతూ జీవితంలో చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యపాత్ర వహిస్తాయని వివరించారు. క్రీడలు విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్, క్రిసెంట్ హై స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డివైఎస్ఓ ఏ. సురేష్, ఎస్జిఎఫ్ సెక్రటరీ కే.లక్ష్మణ్, పిఈటి సంఘం అధ్యక్షులు డాక్టర్. వేల్పుల సురేందర్, పెటటిఎస్ రాష్ట్రఅధ్యక్షులు శోభ, మండలకన్వీనర్లు శైలజ, కుమారస్వామి, సౌజన్య,క్రిసెంట్ హైస్కూల్స్ పిఈటిలు రాజేందర్,మోహన్,నజీమ్ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన క్రీడాకారులు




**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మంగళవారం జిల్లా కేంద్రానికి చెందిన పలువురు క్రికెట్ క్రీడాకారులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సెప్టెంబర్ 21 నుండి 28 వరకు నిర్వహించే జగిత్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోస్టర్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జగిత్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యాకుబొద్దీన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఐదు గేదెల మృతి



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్,09 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ శివారులోని డి-40 కెనాల్ ఏరియా వద్ద విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ఐదు గేదెలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాయి. ఈ గేదెల విలువ సుమారు రూ. 6లక్షల30వేలుగా అంచనా యజమాని మహమ్మద్ ముజీబ్ ఉర్ రహ్మాన్ కన్నీరుమున్నీరై విలపిస్తూ ఈ గేదెల వల్ల వచ్చే ఆదాయంతో కుటుంబ జీవనం సాగుతోంది. భార్యా పిల్లలను పోషించేది విద్యుత్ శాఖ పొరపాటుతో ఈ గేదెలు చనిపోవడం నా జీవితాన్ని అంధకారం లోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహమ్మద్ ముజీబ్ ఉర్ రహ్మాన్ ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం చెల్లించి,తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలి



**చురకలు విలేఖరి చిగురుమామిడి సెప్టెంబర్ 9 :** చిగురుమామిడి మండల ఫోటో & వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కూన సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుంచి 21వ తేది వరకు నార్సింగ్ లో ఓం కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ చిగురుమామిడి మండల ఎస్సై ఆర్ సాయికృష్ణ చేతులమీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, ప్రధాన కార్యదర్శి భూమన్న కోశాధికారి మధుసూదన్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి గౌరవ సలహాదారు మంచికట్ల కనకయ్య ,బరిగెల సదానందం,పెనుకుల సురేష్,ప్రధాన కార్యదర్శి మ్యాదర అనిల్ కుమార్, కోశాధికారి మల్యాలవెంకటేష్,బోయినిసంపత్,పెందోట రఘునాథాచారి, మెరుగు శ్రీనివాస్,ముక్కెర శేషు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న అబ్బు కేశవ రెడ్డి

**-అభినందనలు తెలిపిన లయన్స్ క్లబ్ సభ్యులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 9 :** పెద్దపల్లి జిల్లా ,కల్వచర్ల గ్రామ పరిధిలోని ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటర్ కార్యదర్శి శ్ అబ్బు కేశవరెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశిష్టమైన సేవలకు గుర్తింపుగా ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , డీఈవో మాధవి స్వయంగా అబ్బు కేశవరెడ్డి కి అందజేశారు. విద్యారంగ అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ఆయన చేసిన కృషి విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు నాకు మాత్రమే కాకుండా ప్రగతి విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,తల్లిదండ్రులందరికీ దక్కిన గౌరవం. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో మరింత కృషి చేస్తాను అని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ అవార్డు అందుకున్న సందర్భంగా అబ్బు కేశవరెడ్డి ని అభినందించారు.

## వివాహిత బలవన్మరణం

**-బొప్పాపూర్‌లో విషాదం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 09 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన వివాహిత మహిళ ఈరవేన రమ్య మంగళవారం ఇంట్లో ఉరి పోసుకొని బలవన్మరణం చెందింది. మృతురాలికి ముగ్గురు పిల్లలున్నట్లు సమాచారం. రమ్య ఆత్మహత్యకు కారణాలు తెలియ రాలేదు. సంఘటన స్థలానికి ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి చేరుకొని శవ పంచనామా జరిపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి కృషి

**-క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, సెప్టెంబర్ 09 :** క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు.మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వారు రాజకీయంగా, సామాజికంగా ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ప్రభుత్వ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులం సర్టిఫికెట్ జారీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.క్రిస్టియన్ సంఘాలు కమ్యూనిటీ హాళ్లు,చర్చిలు నిర్మించుకునేందుకు చేసుకుంటున్న దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. క్రిస్టియన్ స్మశానవాటికలు సంబందించిన భూమి కేటాయింపులను వేగవంతం చేయాలని అన్నారు. విద్యా ఉపాధి రంగంలో క్రిస్టియన్లు రాణించాలని తెలిపారు. క్రిస్టియన్స్ అందరూ ఐకమత్యంతో.మెలగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమలను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను అర్హులైన మైనారిటీల కుటుంబాలకు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ, ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లుపాస్టర్లు , క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**



మావోయిస్ట్ ఉద్యమం భారత దేశంలో 1967 నక్సల్బరీ ఉద్యమం నుంచి ప్రారంభమై, వివిధ దశల్లో పునరావృతమై 2004లో సిపిఐ (మావోయిస్ట్)గా పునర్ వ్యవస్థీకరించబడింది. దాదాపు అరవై ఏళ్ల చరిత్రలో నాయకత్వం మార్పులు చాలా తక్కువ. మొదట చారుమజుందర్ సిద్ధాంత ఆధారిత నక్సల్బరీ తిరుగుబాటు తర్వాత పలు ప్రాంతీయ దళాలు ఏర్పడ్డాయి. 1980లలో పీపుల్స్ వార్ గ్రూప్ (%లాజె+%) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలను ఆధారంగా చేసుకొని బలపడింది. 2004లో పీపుల్స్ వార్ గ్రూప్ మరియు మావోయిస్ట్ కమ్యూనిస్ట్ సెంటర్ (%వీజజ%) విలీనం చెంది సిపిఐ (మావోయిస్ట్)గా అవతరించింది. ఆ విలీనానికి ముందు నుంచి ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి ప్రధాన కార్యదర్శిగా కొనసాగి 2018 వరకు సుమారు పదమూడు సంవత్సరాలు పార్టీని నడిపించాడు.ఆయన తప్పుకున్న తరువాత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ప్రధాన కార్యదర్శిగా నియమితుడై దాదాపు ఆరు సంవత్సరాలు ఆ స్థానంలో ఉన్నాడు.భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2010లో మావోయిస్ట్ ప్రభావిత జిల్లాలు 223 ఉండగా, 2024 నాటికి 45 జిల్లాలకు తగ్గాయి. ఒకప్పుడు దాదాపు 90 జిల్లాల్లో తీవ్ర ప్రభావం కలిగిన ఈ ఉద్యమం ప్రస్తుతం మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార?ండ్‌లోని కొన్ని అరణ్యప్రాంతాల్లో మాత్రమే నిలిచి ఉంది. భద్రతా బలగాల నిరంతర ఆపరేషన్లలో 2010%-%2020 మధ్యకాలంలో దాదాపు 2000 మంది మావోయిస్ట్ లు హతమయ్యారు. 2014%-%2024 మధ్య పదేళ్లలో 10,000 మందికి పైగా లొంగిపోయారు. ఈ సంఖ్యలు ఉద్యమ బలహీనతను ప్రతిబింబిస్తున్నాయి.

అటువంటి సమయంలో 2025 మే నెలలో ఎన్కౌంటర్ లో బసవరాజు మృతి చెందడం ఉద్యమానికి ఊహించని శూన్యతను తెచ్చింది. బసవరాజు మరణానంతరం మూడు నెలలపాటు కేంద్ర కమిటీ అత్యవసరంగా సమావేశమై కొత్త నాయకత్వాన్ని నిర్ణయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ప్రధానంగా ఇద్దరు నాయకుల పేర్లు చర్చకు వచ్చాయని చర్చ. ఒకరు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మరొకరు మల్లోజుల వేణుగోపాలరావు అలియాస్ సోను.తిప్పిరి తిరుపతి కరీంనగర్ జిల్లా కోరుట్ల పట్టణానికి చెందినవాడు. మాదిగ దళిత వర్గానికి చెందిన ఈ నాయకుడు 1980లలోనే పీడబ్ల్యుజీ కార్యకలాపాలలో చేరి తరువాతి మూడు దశాబ్దాలుగా అరణ్య ప్రాంతాల్లో మావోయిస్ట్ దళాలను నడిపాడు. ఆయన ప్రధానంగా సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు అధిపతిగా పనిచేస్తూ, దళాల నియంత్రణలో కీలక స్థానాన్ని సంపాదించాడు. ప్రస్తుతం ఆయన వయసు అరవై సంవత్సరాలు దాటింది. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు అరణ్య ప్రాంతాల్లో ఆయన నేరుగా నడిపిన దాడులు దశాబ్దాలుగా భద్రతా బలగాలకు ముప్పుగా నిలిచాయి. వేణుగోపాలరావు మరోవైపు సిద్ధాంత విభాగానికి అధిపతి. ఆయన అన్న కిషన్జీ ఒకప్పుడు పశ్చిమ బెంగాల్‌లో అత్యంత ప్రభావవంతమైన మావోయిస్ట్ నాయకుడిగా 2011లో ఎన్‌కౌంటర్లో మరణించాడు. పెద్దపల్లి జిల్లా, బ్రాహ్మణ వర్గానికి చెందిన వేణుగోపాలరావు ప్రస్తుతం 69 ఏళ్ల వయసులో ఉన్నాడు. సిద్ధాంతపరమైన దృఢత ఉన్నప్పటికీ, సైనిక అనుభవం తక్కువగా ఉండటం, వయసు ఎక్కువ కావడం ఆయనకు ప్రతికూలాలైనట్లు చర్చ.ఈ రెండు పేర్ల మధ్య చివరకు తిప్పిరి తిరుపతిని సెప్టెంబర్ 2025లో కేంద్ర ప్రధాన కార్యదర్శిగా నియమించగా, అధికారికంగా వెంటనే ప్రకటించ లేదు. అంటే అధికారికంగా ఎన్నిక ప్రక్రియ కాదు. అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర కమిటీ తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయం. ఈ నియామకానికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. ఒకటి ఆయనకు ఉన్న సైనిక ఆధిపత్యం, రెండవది ఆయన దళిత వర్గానికి చెందిన వాడని పార్టీ ప్రదర్శించుకోవడం. మావోయిస్ట్ ఉద్యమంలో ఇప్పటివరకు ఉన్న బ్రాహ్మణ, మధ్యతరగతి ఆధిపత్యానికి బదులుగా దళిత నాయకత్వాన్ని ముందుకు తెచ్చి సామాజిక సమీకరణాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశం ఇక్కడ ప్రతిఫలించింది.అయితే ఈ నియామకం ఉద్యమ భవిష్యత్తుకు ఎంతవరకు బలాన్నిస్తుందన్నది ప్రశ్నార్థకమే. ఎందుకంటే 2006లో మావోయిస్ట్ హింసాత్మక సంఘటనలు 1591గా నమోదవ్వగా, 2023 నాటికి అవి 500లోపే మిగిలాయి. 2010లో మావోయిస్ట్ దాడుల్లో 1005 మంది మరణించగా, 2023లో అది 200లోపే పరిమితమైంది. ఈ గణాంకాలు ఉద్యమ శక్తి తగ్గుముఖం పట్టిందనడానికి సాక్ష్యం.ఈ నేపథ్యంలో తిప్పిరి తిరుపతి బాధ్యతలు చేపట్టడం ఒక వైపు ఉద్యమాన్ని నిలబెట్టే ప్రయత్నం, మరోవైపు భద్రతా బలగాల కఠిన చర్యలకు ఎదురొడ్డి నిలబడే సవాలు. ఆయనకు ఉన్న అనుభవం, సామాజిక వర్గ నేపథ్యం ఒక ఆశ కిరణం చూపవచ్చేమో కానీ వాస్తవ గణాంకాలు మాత్రం మావోయిస్ట్ ఉద్యమం దిగజారిపోతున్నదని తెలుపుతున్నాయి. అయినప్పటికీ ఈ నియామకం ఉద్యమ చరిత్రలో కొత్త అధ్యాయం. ఒకవైపు సామాజిక ప్రతినిధ్యాన్ని బలపరచడం, మరోవైపు సంక్షోభ సమయంలో సైనిక వ్యూహ రచనకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం మావోయిస్ట్ వ్యూహంలో ప్రతిఫలిస్తోంది.ఇలా చూస్తే తిప్పిరి తిరుపతి కేంద్ర ప్రధాన కార్యదర్శిగా అవతరించడం ఒక పరిణామం మాత్రమే కాదు, ఉద్యమ దిశను నిర్దేశించే కీలక మలుపు. తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచి పెడతామన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదే పదే స్పష్టం చేస్తున్న, ప్రకటనను క్రమంగా సాకారం చేస్తున్న క్రమంలో... భవిష్యత్తులో తిప్పిరి తిరుపతి నాయకత్వం మావోయిస్ట్ కదలికను స్థిరంగా కొనసాగిస్తుందా లేదా క్షీణింప చేస్తుందా అన్నది భారతీయ తీవ్రవాద చరిత్రలో కీలకమైన ప్రశ్నగా నిలుస్తోంది.

## జిల్లా టీయూడబ్ల్యూజే కార్యవర్గానికి సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,సెప్టెంబర్ 9 :** జగిత్యాల జిల్లా టీయూడబ్ల్యూజే (హెచ్143) ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి కోరుకంటి విజయ్,కోశాధికారి ఎనుగందుల గోపిగౌడ్, ఉపాధ్యక్షులు ఇలియాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీగద్దె రత్నాకర్ లను మెటుపల్లి ప్రెస్ క్లబ్(టీయూడబ్ల్యూజే హెచ్ 143) అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరుల సమస్యల పరిష్కారం కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని,అలాగే యూనియన్ బలోపేతానికి సహకరించాలని,విలేకరులకు అండగా ఉంటూ సేవలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(హెచ్143) ప్రింట్ మీడియా జిల్లా జాయింట్ సెక్రెటరీ బిజ్జారపు నవీన్,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బిజ్జారపు రఘునాథ్, ప్రధానకార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి దురిశెట్టి హరీష్,విలేఖరులు స్వరూప్,అనిల్,స్మరన్ బాబు,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్ల సంక్షేమానికి కమిషన్ వేయాలి



**చురకలు విలేకరి,జగిత్యాల సెప్టెంబర్ 9 :** రాష్ట్ర జనాభాలో 25 శాతం ఉన్న సీనియర్ సిటిజెన్ల సంక్షేమం కోసం కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. మంగళవారం సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్లకూ కమిషన్ వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్ ,దిండిగాల విఠల్,అశోక్ రావు,పబ్బా శివానందం,గంగం జలజ, తదితరులు పాల్గొన్నారు.

## భీమా చెక్కు అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** జగిత్యాల వెలమ సంక్షేమ మండలి సభ్యులు గండ్ర వంశీధర్ రావు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా మంగళవారం జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఇన్సూరెన్స్ ద్వారా మంజూరు చేసిన రూ. 1 లక్ష చెక్కును మండలి అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు మృతుని కుటుంబసభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు, ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు, సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు, ఇమ్మనేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు మేన్నేని సురేందర్ రావు, తాండ్ర అనిల్ రావు, యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, పునుగోటి సురేందర్ రావు, నేషనల్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ అధికారి గండ్ర రామేశ్వర్ రావు పాల్గొన్నారు.

# వెల్గటూర్ మండలంలో 8 ఎంపీటీసీ కేంద్రాలు

**-4 వేల ఓటర్లతో పెద్ద నియోజక వర్గం గా స్థంభంపల్లి**
**-స్థంభంపల్లిని 2 నియోజక వర్గాలుగా విభజించాలి**
**-4 గ్రామాలను కలిపి ఒకే నియోజకవర్గం ఇబ్బందికరం**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 9 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలాన్ని రెండుగా విభజించి ఎండపల్లి కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయడంతో ఇరు మండలాల్లో ఎంపీటీసీ నియోజక వర్గాలను తిరిగి విభజించాల్సిన పరిస్థితిలో వెల్గటూర్ మండలంలో 8 మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలను ఏర్పాటు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారిచేశారు. వీటిలో స్థంభంపల్లి ప్రాదేశిక నియోజకవర్గాన్ని 4 వేల పైచిలుకు ఓటర్లు కలిగిన నాలుగు గ్రామాలను కలుపుతూ ఒకే నియోజకవర్గంగా నిర్ణయిం చారు. గతంలో స్థంభంపల్లి గ్రామపంచాయితీ రెవెన్యూ పరిధిలో నున్న పాశిగాం, వెంకటాపూర్ లు కలిపి ప్రాదేశిక నియోజకవర్గంఉండేది,ప్రస్తుతం బుగ్గారం మండలం నుండి వెల్గటూర్ మండలంలో విలీనం చేసిన బీరుసాని గ్రామాన్ని కూడాఇదేప్రాదేశిక నియోజకవర్గంలో కలిపడంతో ఓటర్ల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం ఈ నాలుగు గ్రామాలు గ్రామపంచాయతీలు గా ఉన్నాయి. గ్రామాల మధ్య దూరభారం ఉండడం,ఎంపీటీసీ విధుల నిర్వాహనకు ఇబ్బంది కలిగే పరిస్థితి,2వేల జనాభాతో ప్రాదేశికనియోజకవర్గం ఏర్పాటు చేయడానికి ఆస్కారం ఉండడం తో, 4 వేల పైచిలుకు ఓటర్లు ఉండడంతో 2 నియోజకవర్గాలు చేయడానికిఎలాంటి అభ్యంతరాలు లేవు. దీన్ని దృష్టిలో పెట్టుకొా ని స్థంభంపల్లి ని 2 వ,నియోజక వర్గం గా చేయాల్సిన అవసరం ఉంది. 4 గ్రామాలు కలిపి 4 వేల ఓటర్ల పైచిలుకు ఉన్నప్పటికీ ఒకే ప్రాదేశిక నియోజకవర్గం గా ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్థంభంపల్లి ప్రదేశిక నియోజకవ ర్గం లో మొత్తం ఓటర్ల సంఖ్య 4,069 ఉండగా, స్థంభంపల్లిలో 1,577 ఓటర్లు, పాశిగాం లో 688,వెంకటాపూర్లో 722, బీరుసాని లో 1082ఓటర్ల సంఖ్యఉంది.స్థంభంపల్లిలో 3, పాశిగాం లో 1,వెంకటాపూర్ లో 2,బీరుసాని లో 2 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. స్థంభంపల్లి, పాశిగాం గ్రామాలు కలిపితే 2, 265 ఓటర్లు, వెంకటాపూర్,బీరుసాని గ్రామాలు కలిపితే1,804 ఓటర్ల సంఖ్య ఉంటుంది . ఈ విదంగా బీరుసాని కేంద్రంగా ఎంపీటీసీ కేంద్రం ఏర్పాటు చేయవచ్చు, లేదంటే స్థంభంపల్లి కేంద్రంగా రెండవ మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గంగా కూడా ఏర్పాటు చేయవచ్చు. ఇలా కాకుండా దూరభారంగా ఉన్న 4 గ్రామాలను కలిపి ఒకే ఎంపీటీసీ కేంద్రంగా చేయడం సరికాదని పలువు రు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పునరాలోచన చేసి మార్పు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా వెల్గటూర్ (2430) ఎంపీటీసీ కేంద్రంగా కుమ్మరిపల్లె, (591) రాజక్కపల్లె(708) గ్రామాలను కలిపి 3729మంది ఓటర్లు, జగదేవుపేట ఎంపీటీసీ కేంద్రంగా 2,106 ఓటర్లు, మొక్కట్రావుపేట (1203) కేంద్రంగాకప్పరావుపేట, (649) కోటిలింగాల(436)ను కలిపి 2,288 ఓటర్లు,కిషన్రావు పేట(1474) కేంద్రంగా సంకెనపల్లి(567) శాఖపూర్(1148) కలిపి 3189 ఓటర్లు, మత్తునూర్(1778) కేంద్రంగా రాంనూర్(806) ను కలిపి 2,584 ఓటర్లు,పైడిపల్లి కేంద్రంగా 2050 ఓటర్లు. చెగ్యాం(2029) కేంద్రంగా తాళ్ళకొత్తపేట (640)ను కలిపి 2,669 ఓటర్లతో 8 మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలను ఏర్పాటు చేశారు. మొత్తం నియోజకవర్గాల్లో 44 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కు శ్రీకారం చుట్టడంతో ఈ నియోజకవర్గాల్లో రిజర్వేషన్లు మారే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయడంలో సంబంధిత అధికారులు ఎన్నికలకు సిద్ధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 09 :** ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉందని రాజీ పడ దగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు.రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని,డబ్బులను వృధా చేసుకోవద్దని,జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్ పి తెలిపారు.

## ఎస్పీని కలిసిన టిడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 9 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇమ్రాన్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో వినాయక నవరాత్రులు, నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడం పట్ల మహమ్మద్ ఇమ్రాన్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ప్రజల్లో నిలిచిపోయిన వ్యక్తి కాళోజి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 9 :** తెలంగాణ ప్రజల్లో నిలిచిపోయిన వ్యక్తి కాళోజీ నారాయణ రావు అని అంతర్గామ తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. మంగళవారం అంతర్గాం మండలము లోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజాకవి, తెలుగు రచయిత కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను తహసిల్దార్ తూము రవీందర్ ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దారు తూము రవీందర్ కాళోజీ విద్యాభ్యాస ప్రతిభ, సాహిత్య వైభవం,రచనలు, పురస్కారాలు ,గౌరవాలు,స్వాతంత్రోద్యమంలో ఉద్యమ పాత్ర మరియు తెలంగాణా వాదం, కాళోజీ వ్యక్తిగత జీవిత విశేషాలను, రాజకీయ జీవతం గురించి క్షున్నంగా వివరించారు.కాళోజీ గారు నేరుగా ప్రజలతో కలసి వారి సమస్యలపై ఉద్యమాల్లో ప్రేరణ కలిగించే అరుదైన వ్యక్తి అని ఇలాంటి మహానియులను ఎల్లవేళలా స్మరిస్తూ వారు చూపిన దారులలో నడవాలని కోరారు. ఇందు లో కార్యాలయ సిబ్బంది నాయబ్ తహ సిల్దార్ మల్యాల తిరుపతి,మండల గిరిద




వార్లు,సీనియర్,జూనియర్ సహాయకులు , మండల స్టాటిస్టికల్ ఆఫీసర్, ఆపరేటర్లు, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్లు, సర్వేయర్,ట్రైనింగ్ సర్వేయర్లు మరియు కార్యాలయానికి వచ్చిన ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 9 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు దండే రమేష్ (ఠాగూర్) తండ్రి రాజయ్య మరణించగ వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మంగళవారం రాజయ్య మృతిచెందగా ఆయన పార్థీవ దేహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ అంతిమయాత్రలో తాటి కొండ శంకర్ బొమ్మగాని అనిల్ గండి శ్రీనివాస్ గౌడ్,పోల్ దాసరి సాయి కుమార్,తోట రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# రింగ్ టెన్నిస్ జాతీయ లెవెల్లో ప్రతిభ కనబరిచిన దీక్షిత్ సాత్విక్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని)సెప్టెంబర్ 9 :** మంథని పట్టణం లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలురు గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ఎం. దీక్షిత్ 8 వ తరగతి, జి. సాత్విక్ 9వ తరగతి ల విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం తరుపున ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లోని లక్నో నగరంలో సబ్ జూనియర్స్ రింగ్ టెన్నిస్ పెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన జాతీయ క్రీడా పోటిలలో పాల్గొని జాతీయ స్థాయిలో వెండి పతకం, కాంస్య పతకం తో పాటు



సర్టిఫికెట్ సొంతం చేసుకొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉటూరి శ్రీనాథ్ విజయం పై సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులను,పిడి రమేశ్,పిఇటి పుష్ప లత లను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ చదువుల్లోనే కాకుండా, ఆటల్లో, డ్యాన్సుల్లో, పాటల్లోనూ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు పాఠశాలకు ఎంతో గర్వ కారణమని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రతిభను వెలికితీసేలా పాఠశాల వేదికగా ఉంటుందని, క్రీడలతో పాటు చదువులకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్స్ పాల్ ఎ. రవి పాల్గొనడం జరిగినది.